TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 136 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.10.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

# వివక్ష-పేదరిక నిర్మూలనే లక్ష్యం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: తెలంగాణలో వివక్ష, పేదరికాన్ని నిర్మూలించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దానికోసం విద్య, వ్యవసాయం, కమ్యూనికేషన్ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామని ప్రకటించారు. తెలంగాణ సుస్థిర, సమ్మిళిత అభివృద్ధికి బాటలు వేసేలా తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ దార్శనిక పత్రంగా ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్- 2047 ముగింపు సభలో విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరిం చారు. ఈ డాక్యుమెంట్ కాపీని రోబో వేదిక పైకి తీసుకురావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సభ ముగిసిన అనంతరం డ్రోన్ టెక్నాలజీ ద్వారా విజన్ డాక్యుమెంట్‌లోని అంశాలను వ్యూహాత్మక దృశ్యాలతో ఆకాశంలో ప్రదర్శించారు. ఆ షోకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నిటిఅయోగ్ వైస్ చైర్మెన్ సుమన్‌బెర్రి, ఆర్‌బీఐ మాజీ గవర్నర్లు దువ్వూరి సుబ్బారావు, రఘురామరాజన్, ఎస్టీమ్ గ్లోబల్ గెస్ట్ సర్ టోనీ బ్లెయర్, మహీంద్రా గ్రూప్ చైర్మెన్ మహీంద్రా ఆనంద్, ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణ్యం, కార్తిక్ మురళీధరన్, సినీనటుడు చిరంజీవి వేదికపై ఆశీనులయ్యారు. ఆన్‌లైన్‌ద్వారా ప్రేమ్‌జీ వాసవ్ కార్య క్రమంలో భాగస్వామి అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు ఆన్‌లైన్‌లో నాలుగు లక్షల మంది తమ విలువైన సలహాలు, సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చారని తెలిపారు. తెలంగాణ మట్టికి గొప్ప చైతన్యం ఉందన్నారు. జల్, జంగిల్, జమీన్ నినాదంతో కొమురం భీం, ఆ తర్వాత భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం వేలాది మంది పోరాటాలు చేసిన గడ్డ అని చెప్పారు. ఆ స్ఫూర్తి నుంచే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సోనియాగాంధీ, మన్మోహన్‌సింగ్ ప్రకటించారని వివరించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఆశించిన, ప్రణాళికాబద్ధ అభివృద్ధి జరగలేదనీ, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం తెలంగాణ ప్రజలు ఆశతో ఎదురుచూడాల్సి వచ్చిందని చెప్పారు. 2047 నాటికి మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేండ్లు అవుతుందనీ, అప్పటివరకూ దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలోనే నాలుగో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోడీ వికసిత్ భారత్ లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని చెప్పారు. దేశంలో 2.9 శాతం జనాభాగా ఉన్న తెలంగాణ రాష్ట్రం ఐదు శాతం జీడీపీని కాంట్రిబ్యూట్ చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ద్వారా పది శాతం డీజీపీని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని సీఎం ప్రకటించారు. మేధావులను, ఆర్థికనిపుణులను, వ్యాపారవేత్తలను,




ప్రజలను భాగస్వామ్యం చేసి రూపొందించిన ఈ పాలసీని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు అంకితం చేస్తున్నామని చెప్పారు. యువత, రైతులు, మహిళలకు ఈ పాలసీ ద్వారా ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

గాంధీ సూచనల మేరకు తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ తొలుత విద్య, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడున్న ప్రముఖ యూనివర్సిటీలు, ప్రముఖ ప్రాజెక్టులను ఏర్పాటు చేశారని వివరించారు. అదే దారితో తమ ప్రభుత్వం కూడా విద్య, ఇరిగేషన్‌తో పాటు కమ్యూనికేషన్ రంగానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని తమ ప్రభుత్వం గుర్తించిందన్నారు. చైనా, జపాన్, కొరియా, సింగపూర్ దేశాల్లో అభివృద్ధే తమకు రోల్‌మోడల్ అని చెప్పారు. ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. భారతీయుల ఆయు ప్రమాణం 73 ఏండ్లు ఉన్నదంటే దానికి నెహ్రూ తీసుకొచ్చిన విధానాలే కారణమని గర్వంగా చెప్పారు. తనకు 11 ఏండ్ల ప్రాయంలో పెద్ద యాక్సిడెంట్ జరిగిందనీ, ఉస్మానియా ఆస్పత్రిలో ట్రీట్‌మెంట్ తీసుకున్నానని చెప్పారు. అలాంటి ఆస్పత్రులను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో ముందుకు సాగుతామని తెలిపారు. నేటికీ గ్రామాల్లో ప్రజలు వివక్షా రూపాలను ఎదుర్కొంటున్నారనీ, కొందరిని దేవాలయాల్లోకి కూడా రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం నుంచి జాతి వివక్షను దూరం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. దళితులకు, ఆదివాసీలకు, మైనార్టీలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లు వేర్వేరుగా ఉండటం, ఆ పిల్లల్లో తాము వేరు అనే భావన ముద్ర పడేలా చేయడం సరికాదనే ఉద్దేశ్యంతోనే వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు రూపకల్పన చేశామన్నారు. 140 కోట్ల ప్రజానీకమున్న మన దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క గోల్డ్‌మెడల్ కూడా రాకపోవడం లోటేననీ, దానికోసమే ప్రత్యేక క్రీడా పాలసీ రూపొందించామన్నారు. దీర్ఘకాలిక లక్ష్యాలతో విజన్ డాక్యుమెంట్‌కు రూపకల్పన చేశామన్నారు.

ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురాంరాజన్ మాట్లాడుతూ హెల్త్, ఎడ్యుకేషన్, స్కిల్ మీద కేంద్రకరించి పనిచేయడం గొప్ప విషయమన్నారు. దేశంలో పట్టణీకరణతో పాటు, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతున్నాయని చెప్పారు.

ఆర్‌బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు మాట్లాడుతూ గతంలో ఐకాన్ సిటీగా బెంగుళూరు ఉండేదనీ, ఇప్పుడు ఆ స్థానాన్ని హైదరాబాద్ వేగంగా ఆక్రమిస్తోందని తెలిపారు. నిరుద్యోగం నిర్మూలనపై ప్రభుత్వం ఫోకస్ పెట్టి పనిచేస్తున్నదన్నారు. ఏటా 8 నుంచి 9 శాతం వృద్ధి రేటు సాధిస్తే పదేండ్ల తర్వాత తెలంగాణ మోడల్ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విజన్ డాక్యుమెంట్‌పై ప్రతి ప్యానెల్ విభిన్న ఆలోచనలను తమతో పంచుకున్నదని తెలిపారు. పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలు కలిపితేనే ఉత్పాదకత వుతుందనీ, ఆ దిశగా తమ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించుకున్నదని వివరించారు.

ప్రముఖ సినీ నటుడు చిరంజీవి మాట్లాడుతూ హైదరాబాద్‌ను గ్లోబల్ ఫిల్మ్‌హబ్‌గా మార్చాలనే ఆలోచనను సీఎం తనతో పంచుకున్నారని తెలిపారు. అన్ని దేశాల నటులు ఇక్కడకు వచ్చి షూటింగ్‌లు చేయించాలనే ఆలోచన రావడం గొప్ప విషయమనీ, హైదరాబాద్ నగరంలో విభిన్న వాతావరణ పరిస్థితులు, వనరులు ఉన్నాయని తెలిపారు.

సినిమా హబ్‌గా తెలంగాణను మార్చేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామనీ, దీనికోసం ప్రత్యేకంగా ఓ సదస్సు ఏర్పాటు చేయాలని కోరారు. నిటి అయోగ్ వైస్ చైర్మెన్ సుమన్‌బెర్రి మాట్లాడుతూ తెలంగాణలో మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయనీ,

దాన్ని ఆధారం చేసుకొని ఉత్పాదకతపై ఫోకస్ పెట్టాలన్నారు. నిటి ఆయోగ్ లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ విజన్ ఉందని ప్రశంసించారు. వైద్యం, విద్య విషయంలో రోడ్‌మ్యాప్ వేసుకోవడం గొప్ప విషయమని ప్రసంసించారు.

ప్రజలే కేంద్రంగా బ్లూ ప్రింట్

మహీంద్రా గ్రూప్స్ చైర్మెన్ ఆనంద్ మహీంద్రా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ రైజింగ్ విజన్ బ్లూ ప్రింట్ ప్రజలే కేంద్రంగా ఉన్నదని మహీంద్రా గ్రూప్స్ చైర్మెన్ ఆనంద్ మహీంద్రా చెప్పారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో ఈ సమ్మిట్ కొత్త అధ్యాయమనీ, ఫ్యూచర్ విజన్ ప్రకటించడం గొప్ప విషయమన్నారు. అయితే ఇది ఛాలెంజింగ్‌తో కూడుకున్నదని చెప్పారు. తనను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి చైర్మెన్‌గా ఉండాలని కోరగా మొదట తిరస్కరించాననీ, ఆ తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి విజన్, లక్ష్యాలు విన్నాక కాదనలేకపోయానని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ భారతదేశ స్థితిగతిని మార్చబోతుందని తెలిపారు.

# తెలంగాణ ద్రోహి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ ద్రోహి అని మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ అంటే పోరాటం, త్యాగమనీ, రేవంత్ అంటే వెన్నుపోటు, ద్రోహం అని అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో విజరు దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ నవంబర్ 29న కేసీఆర్ దీక్షా దివస్ లేకపోతే డిసెంబర్ 9న విజరు దివస్ లేదనీ, ఈ రెండూ లేకుంటే జూన్ 2న తెలంగాణ అవతరణ లేదని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి సమైక్యవాదుల బాటలో నడుస్తూ తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చే హక్కు సీఎంకు లేదన్నారు. పోరాటంలో పుట్టిన తెలంగాణ తల్లి విగ్రహాలు గ్రామగ్రామాన ఉన్నాయని చెప్పారు. రేవంత్‌రెడ్డి నకిలీ తల్లిని తయారు చేశారని ఆరోపించారు. ప్రజల తలరాతలు మారుస్తానంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ తెలంగాణ తల్లిని మార్చారని అన్నారు. తెలంగాణ చిహ్నాన్ని మారుస్తామంటున్నారని చెప్పారు. తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. భారత్‌పై టారిఫ్‌లు పెంచుతూ విద్యార్థులకు గురిచేస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేరును హైదరాబాద్ రోడ్డుకు ఎలా పెడతారని ప్రశ్నించారు. ఇది భారతీయులను అవమానించడమేనని అన్నారు. డిసెంబర్ 23న కాంగ్రెస్ విద్రోహ దినం జరపాలన్నారు. నాడు సోనియాను బలిదేవత అన్న రేవంత్‌రెడ్డి ఇప్పుడు మాటమార్చి దేవత అంటున్నారని చెప్పారు. కేసీఆర్ ఎప్పుడు బయటకు రావాలో అప్పుడు వస్తారనీ, మళ్లీ సీఎం అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం కేసీఆర్ పేరు చరిత్రపుటల్లో ఉంటుందన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని పరిరక్షించుకోవడానికి మరోపోరాటానికి సిద్ధం కావాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. అందుకోసం తెలంగాణ ఉద్యమకారులంతా ఏకం కావాలన్నారు. మాజీమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ




మహాత్మాగాంధీ దేశానికి ఎలాగో తెలంగాణకు కేసీఆర్ అలా ఉంటారని అన్నారు. శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రను కాంగ్రెస్ వక్రీకరిస్తోందన్నారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ లేదనీ, అభివృద్ధి లేదని చెప్పారు. మాజీ ఎంపీ బి వినోద్ కుమార్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ ఉద్యమంలోనే పాల్గొనలేదనీ, అలాంటపుడు కేసీఆర్ దీక్ష గురించి ఆయనకెలా తెలుస్తుందన్నారు. తెలంగాణ ప్రక్రియ ప్రారంభిస్తున్నామంటూ డిసెంబర్ తొమ్మిదిన కేంద్రం ప్రకటన ఇచ్చినా కొన్ని రోజుల్లోనే వెనక్కి తీసుకుందని చెప్పారు. డిసెంబర్ 23న విద్రోహ దినంగా పాటించాలని సూచించారు. బీఆర్ఎస్ నేత జి దేవీప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, నాయకులు జూలూరి గౌరీశంకర్, ఎర్రోళ్ల శ్రీనివాస్, రాకేశ్‌రెడ్డి, విజరుకుమార్, మాగంటి సునీత, కిశోర్‌గౌడ్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇదీ మన 'విజన్'

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: అన్ని రంగాల్లో అన్‌స్టాపబుల్ అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ 2047" డాక్యూమెంట్‌ను రూపొందించింది. రాబోయే రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని సమగ్రంగా, సమ్మిళిత, సుస్థిర భవిష్యత్‌కు విధాన పత్రం బాటలు వేయనుంది. మంగళవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2047 ముగింపు సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిప్రాయాలు, ఆకాంక్షలకు ఇందులో చోటు కల్పించారు. దీని తయారీలో నిటి ఆయోగ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్లు పాలుపంచుకున్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేయడమే ప్రధాన విజన్‌గా రూపొందించారు. అదునాతన సాంకేతికత, కొత్త ఆవిష్కరణలు, సమర్థవంతమైన ఆర్థిక వనరులతో పాటు సుపరిపాలన ఈ ఆర్థిక వృద్ధికి దోహదంగా పని చేస్తాయని ఇందులో పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి కోర్, ప్యూర్, రేర్ అనే మూడు-జోన్ల నమూనాను కీలకంగా ప్రస్తావించారు. హైదరాబాద్ సిటీతో పాటు పరిసర ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య సమతుల్య, పరస్పర



ఆధారిత వృద్ధిని సాధించాలని నిర్ణయించారు. 2047 నాటికి జాతీయ జీడీపీలో తెలంగాణ వాటా పదో వంతుకు చేరాలని లక్ష్యమని పేర్కొన్నారు. పెట్టుబడులకు గమ్యస్థానంగా, ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను ప్రపంచ స్థాయి మౌలిక వసతులున్న అత్యాధునిక రాష్ట్రంగా తీర్చిదిద్దటం, అన్ని వర్గాలకు సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలబెట్టడాన్ని ప్రస్తావించారు.

# కేంద్రం చేతిలో ఈసీ

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకే కేంద్రం ఈసీని వాడుకుంటోందని, క్షేత్రస్థాయిలో ఎన్నికల సంస్కరణలు అమలు కావడం లేదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. రాజ్యాంగ వ్యవస్థలను చేతుల్లోకి తీసుకోవడమే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఎజెండా అని, ఆ ఎజెండానే ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తోందని ధ్వజమెత్తారు. మంగళ వారం లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలు, సర్‌పై జరిగిన చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదని, అన్ని వ్యవస్థలపైనా ఆధిపత్యం చూపుతున్నారని విమర్శించారు. ఎన్నికల వ్యవస్థను సైతం ఆర్ఎస్ఎస్ తన గుప్పెట్లో ఉంచుకుందని ఆరోపించారు. ఇప్పటికే దేశంలోని విద్యా వ్యవస్థను మార్చేశారని, దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యతిరే కులను ప్రభుత్వం టార్గెట్ చేస్తోందని ఆరో పించారు. ఎన్నికల కమిషనర్లకు మోడీ, అమిత్ షా బహుమతులిస్తు న్నారని, సీబీఐ, ఈడీలను ప్రభుత్వం తన గుప్పిట్లో ఉంచు కుందని ఆరోపణలు గుప్పించారు. కేంద్రం, ఎన్నికల సంఘం కుమ్మక్కయ్యా యని, తాను నిజాలు మాట్లాడుతుంటే బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని అన్నారు. తాను ఏదీ తప్పుగా మాట్లాడలేదని, పూర్తి ఆధారాలతోనే మాట్లాడుతున్నానని చెప్పారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రం గొప్పలు చెప్పుకుంటోదని రాహుల్ విమర్శించారు. ఉత్తర ప్రదేశ్, హర్యానాలో పలు చోట్ల 'ఓట్ చోరీ' జరిగిందన్నారు. ఎన్నికల అధికారులు ఫుటేజీను ధ్వంసం చేశారని, ఫేక్ ఓట్లపై ఈసీ స్పష్టత ఇవ్వలేదని తెలిపారు. తాను అడిగిన ప్రశ్నలకు ఇప్పటికీ ఈసీ సమాధానం ఇవ్వలేదన్నారు.




వందేమాతరం గేయానికి ఎంతో ఔన్నత్యం ఉంది: రాజ్యసభలో అమిత్ షా

దేశ ప్రజల్లో వందేమాతరం ఎప్పటికీ స్ఫూర్తి నింపుతూనే ఉందని కేంద్ర హౌం మంత్రి అమిత్ షా అన్నారు. జాతీయగీతం 'వందేమాతరం' 150 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం రాజ్యసభలో చర్చ జరిగింది. వందేమాతర గేయాని కి గతంలోనూ ఎంతో ఔన్నత్యం ఉందని, 2047 లోనూ ఉంటుందని అన్నారు. వందేమా తరం గీతాన్ని రచించిన బంకిమ్ ఛటర్జీ బెంగాల్‌లో పుట్టడం నిజమని, కానీ వందేమాతర గేయం బెంగాల్‌కో, ఇండియాకో మాత్రమే పరిమితమైనది కాదని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన భారతీయ వీరులు ప్రపంచంలో అజ్ఞాతంగా ఎక్కడ కలిసినా వందేమాతరం అని నినదించేవారని తెలిపారు. నేటికీ మన సరిహద్దుల్లో దేశ అంతర్గత భద్రత కోసం ప్రాణత్యాగాలు చేస్తున్న మన బలగాల నోట నిరంతరం వందేమాతరం మారుమ్రోగు తోందని అన్నారు. తరతరాలకు వందే మాతరం స్ఫూర్తినిస్తోందని, వందేమాతర గీతంపై ఉభయ సభల్లోనూ చర్చ జరపడం వల్ల భవిష్యత్ తరాల వారూ మన జాతీయగీతం ప్రాధాన్యత, కీర్తిని తెలుసుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు.

ప్రభుత్వ ఏర్పాటులో శ్యామ్ ప్రసాద్‌కు దేశభక్తి ఎక్కడుంది? :రాజ్యసభలో ప్రతిపక్ష నేత ఖర్గే

జిన్నా ఒత్తిడితో జవహర్‌లాల్ నెహ్రూ వందేమాతరంపై రాజీ పడ్డారని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యకు రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే సవాల్ చేశారు. "శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ముస్లిం లీగ్‌తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు బీజేపీ దేశభక్తి ఎక్కడ ఉంది?" అని ఖర్గే ప్రశ్నించారు. బీజేపీ విదేశాంగ విధానాన్ని విమర్శించారు. యూఎస్ డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి పతనంపై ఆందోళనలను లేవనెత్తారు. దీనితో అధికార పార్టీ ఎంపీల నుంచి నిరసనలు వ్యక్త మయ్యాయి. తన ప్రసంగాన్ని "వందే మాతరం" జపిస్తూ ప్రారంభించారు. ఇది చాలా కాలంగా తనకు అలవాటుగా ఉందని, ట్రెజరీ బెంచ్‌లోని కొందరు అలా చేయడం ప్రారంభించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మకంగా వందేమాతరంను ఒక నినాదంగా మార్చుకుందని, దానితో పార్టీ కార్యక్రమాలను ప్రారంభిం చిందని, అదే సంప్రదా యాన్ని అనుసరించాలని అన్నారు. ఆప్ ఎంపీ సంజరు సింగ్ మాట్లాడు తూ వందేమా తరం పాడినం దుకు జైలు శిక్ష అనుభవించిన ఆర్ఎస్ఎస్ నుంచి కనీసం నలుగురు పేర్లు చెప్పాలని అన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆర్ఎస్ఎస్‌కి చరిత్ర లేనందున వారి పేర్లు చెప్పలేనని తెలిపారు.

# విద్యార్థులకు అందించే పౌష్టిక ఆహారంపై యాప్ ద్వారా పర్యవేక్షణ


## ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) పరిధిలో గల ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీమ్–ఆసిఫాబాద్ జిల్లాలలో ఉన్న గిరిజన పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారంపై ఐటిడిఏ పల్స్ యాప్ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతోందని ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు అందించే కామన్ డైట్ మెనూను సక్రమంగా అమలు చేయడాన్ని పర్యవేక్షించేందుకు ఈ యాప్‌ను ప్రవేశపెట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈ యాప్ ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రతి రోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనాల ఫోటోలను అప్‌లోడ్ చేస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు యాప్‌ను సమర్థంగా వినియోగిస్తూ ఫోటోలు, వివరాలు తరచూ అప్లోడ్ అవుతున్నాయని, ఈ వివరాలను ఐటిడిఏ కార్యాలయం రోజువారీగా సమీక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. యాప్ వినియోగంలో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఆహార నాణ్యత, పరిశుభ్రతను నిర్ధారించేందుకు అప్‌లోడ్ చేసిన ఫోటోలను ప్రాజెక్టు అధికారి పేషి రోజువారీగా పరిశీలిస్తోందని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారుల ద్వారా అప్‌లోడ్ చేసిన ఆహార అంశాలు, వాటి నాణ్యతను ఎ.ఐ. ఆధారంగా కూడా పరిశీలించే విధానం అమలులో ఉందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఈ వ్యవస్థను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు ఐటిడిఏ సిద్ధమవుతోందని ప్రాజెక్టు అధికారి వెల్లడించారు.

# ఎన్నికల నిర్వహణలో ఎటువంటి సమస్యలు కలుగ కూడదు: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు మంగళవారం సాయంత్రం మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అబ్జర్వర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాల వారిగా మొదటి విడత ఎన్నికలు నిర్వహించే సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలు, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కొరకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, రెండు వందల మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండకుండా చూడాలన్నారు. ఉపసర్పంచ్ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడత ఎన్నికల్లో భాగంగా ఆరు మండలాల్లో, 166 సర్పంచ్, 1392 వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి అని చెప్పారు. పోలింగ్ సామాగ్రి పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. సరిపడినంత మంది సిబ్బందిని నియమించడంతో పాటు, వారికి శిక్షణ పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు చెప్పారు.

పోలీసు బందోబస్తుతో ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మొదటి విడత ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి చేస్తామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ అఖిల్ మహాజన్, ఎన్నికల సాధారణ పరిశీలకులు టి.వెంకన్న, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డిపిఓ రమేష్, డిడబ్ల్యుఓ మిల్కా, డిఎల్పీవో ఫణిందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ఏర్పాట్లను

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం నార్నూర్ మండలంలో పరిశీలించారు.






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి తడిహత్నూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి, సిబ్బంది నియోజకవర్గాల వారీగా చేపట్టిన ఏర్పాట్లు, పోలింగ్ మెటీరియల్ అందుబాటు, భద్రతా చర్యలు, అమలు చేస్తున్న మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సహా పలు అంశాలను ఆరా తీశారు. తరువాత నార్నూర్ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంను కూడా కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ పంపిణీ విధానం, రవాణా సదుపాయాలు, క్యూలైన్ నిర్వహణ, సహాయక డెస్క్ వ్యవస్థ వంటి అంశాలు సమగ్రంగా పరిశీలించారు. పోలింగ్ రోజు ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ప్రజాస్వామ్య ప్రక్రియను పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనల్లో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఎంపీడీవో, తహసిల్దార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదు: రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని.



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి– మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అబ్జర్వర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాల వారిగా మొదటి విడత ఎన్నికలు నిర్వహించే సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలు, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల వివరాలను ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కొరకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, రెండు వందల మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండకుండా చూడాలన్నారు. ఉపసర్పంచ్ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తిచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఆరు మండలాల్లో 120 గ్రామ పంచాయతీ స్థనాలకు మొదటి దశ ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులు, పిఓ, ఓపిఓ, ఇతర అధికారులను అవసరానికి అదనంగా నియమించుకోవడంతో పాటు, వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామని వివరించారు. సరిపడినంత పోలింగ్ సామాగ్రి అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఎన్నికల సామాగ్రి పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, పకడ్బందిగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం మాట్లాడుతూ, మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. ఇప్పటికే దాదాపు ఓటరు స్లిప్ ల పంపిణీని పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల ప్రక్రియను వెబ్ కాస్టింగ్ చేసేందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మొదటి దశ గ్రామ పంచాయితీ ఎన్నికలకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ ఉపేంద్రా రెడ్డి, ఆర్డీవో రత్నకళ్యాణి, డిపిఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్న, జెడ్పీ సీఈవో శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ రాజర్షి షా నార్నూర్, గాదిగూడ మండలాల్లో పలు అభివృద్ధి - పర్యవేక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.

## విద్య, సంక్షేమం, ఎన్నికల ఏర్పాట్లు వంటి విభాగాల్లో జరుగుతున్న పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు.



కూరగాయలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



వంటగదిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా



విద్యార్థులతో భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ : నార్నూర్ మండల కేంద్రంలోని ఎంపీపీస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల పఠన – వ్రాత నైపుణ్యాలను స్వయంగా పరీక్షించారు. పిల్లలతో మాట్లాడి వారి అభ్యాస స్థాయిని అంచనా వేశారు. బోధన నాణ్యతను ఇంకా మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల హాజరు, బోధన రికార్డులు, తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత నేపథ్యంలో గాదిగూడ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటైన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది కూర్చోబెట్టే విధానం, ఓటింగ్ సామగ్రి పంపిణీ, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను వివరంగా పరిశీలించి అధికారుల చర్యలను సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమయానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. తర్వాత కలెక్టర్ గాదిగూడ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ స్టోర్ గది, వంటశాల, భోజనశాల పరిశుభ్రత, ఆహార నాణ్యతను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో భోజనం చేస్తూ వారి అవసరాలు, సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. విద్యార్థుల భద్రత, పరిశుభ్రత, నివాస సదుపాయాల విషయంలో అధికారులు మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఎంపీడీవో, తహసిల్దార్, ఉపాధ్యాయులు, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని మంగళవారం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

యాదగిరిగుట్ట : గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం, యాదగిరిగుట్ట మండలంలోని బీర్ల అయిలయ్య సొంత గ్రామం సైదాపూర్, మాసాయిపేట, గౌరయిపల్లి, సాధువెల్లి, కాచారం, ధర్మారెడ్డి గూడెం, చిన్న కందుకూరు, పెద్దకందుకూరు, చోల్లేరు, వంగపల్లి, రామాజిపేట లలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి గ్రామాలను ఈ ప్రజా పాలనలో అభివృద్ధి చేసుకుందామన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే కాంగ్రెస్ మద్దతు తెలిపిన సర్పంచ్, వార్డు అభ్యర్థులను గెలిపి స్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. గత పదేళ్ళ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయని ఇందిర మ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండే ళ్లలోనే అమలు చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగయ్యాయని ప్రజలు చెప్తుంటే సంతోషంగా ఉందన్నారు. మతం పేరుతో బీజేపీ, అక్రమంగా సంపాదించిన సొమ్ముతో బీఆర్ఎస్ గెలవాలని చూస్తోందనీ అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రలోభాలకు ప్రజలు లొంగబోరని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో నియోజకవర్గంలో 90 శాతానికి పైగా సర్పంచ్ స్థానాలను గెలుచుకోబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.

# ఆదరించి గెలిపిస్తే ఆదర్శ గ్రామంగా అభివృద్ధిచేస్తా

కట్టంగూర్ : ఆదరించి గెలిపిస్తే గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని మండలంలోని అయిటిపాముల మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బెజవాడ సైదులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది సుక్కయ్య అధ్వర్యంలో మంగళవారం నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను ఓటు అభ్య ర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019లో ప్రజలు ఆదరించి తన భార్య సరోజనను సర్పంచ్ గెలిపిండంతో గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టానని తెలిపారు. ప్రధానంగా రైతు వేదిక, సీసీ రోడ్డు, మైనేజీలను నిర్మిండంతో పాటు గ్రామ అవసరాల కోసం గ్రామపంచాయతీకి రెండుట్రాక్టర్లు, ఆటో, ట్యాంకర్ ను మంజూరు చేయించా నని తెలిపారు. తన సహకారంతో గ్రామంలోబీఈడీ, బీపీడీ కళాశాల, కాటన్ మిల్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే గెలువగానే నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం రూ. 30లక్షలు, గ్రామంలో సీసీ రోడ్లుకు రూ.34 లక్షలు మంజూరు చేయించడంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు







జగిత్యాల అమృత్ తెలంగాణ డిసెంబర్ 09: జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.,సోనియా గాంధీ నాయకత్వం,రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి..జీవన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు,మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి, డీ సీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా, జీవన్ రెడ్డి మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్ష సోనియా గాంధీ నెరవేర్చారు కరీంనగర్ లో ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేశారు. ఆత్మబలిదానాలకు ముగింపు పలుకాలని సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు.సామాజిక తెలంగాణ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉంది తెలంగాణ అభివృద్ధి అన్ని సామాజిక వర్గాల భాగస్వామ్యంతో సాధ్యం అవుతుంది.భారత్ జోడో రాహుల్ గాంధీ మార్గదర్శకులు అయ్యారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు మూలం సోనియా గాంధీ తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చి ప్రజల గుండెల్లో నిలిచిపోయారు అన్నారు.

# ఒక అడుగు గ్రామ అభివృద్ధి కొరకు ఉంగరం గుర్తు కే మీ అమూల్యమైన ఊటెయ్యండి,...

## సర్పంచ్ అభ్యర్థి అరుణ్ లాల్,.....



ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అభ్యర్థి అరుణ్ లాల్

నిర్మల్ జిల్లా నర్సాపూర్(జి) డిసెంబర్ 9 అమృత్ తెలంగాణ, నర్సాపూర్ జి మండలంలోని బూరుగుపల్లి తండా గ్రామ అభివృద్ధి కొరకు మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకు వేసి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్త బూరుగుపల్లి తాండ గ్రామం ప్రజలకు పెద్దలకు యువకులకు,మహిళా సోదరీమణులకు మిత్రులకు నా అన్నదమ్ములకు అక్క చెల్లెళ్లకు ప్రతి ఒక్కరికి నా యొక్క నమస్కారాలు స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక మెజరిటీతో ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మనసారా కోరుకుంటూ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నా.ను జీవితం అంతా గ్రామ శ్రేయస్సు కోసమే పనిచేస్తానని సుఖాల్లో అండగా ఉంటానని పార్టీలకు అతీతంగా ఎటువంటి భేదాలు లేకుండా అందరికీ సామాన్యంతో ఆదరిస్తానని గ్రామ సేవ చేసే అవకాశాన్ని ఇవ్వాలని, గ్రామ సమస్యల పట్ల మరింత అంకిత భావంతో పనిచేసేలా ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు






సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ చేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని వేడుకలను ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డిపాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ అడ్డి బోజారెడ్డి, మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి , కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సోనియాగాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. అనంతరం రిమ్స్ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

## మూడు విడతల ఎన్నికలకు జిల్లా పోలీసు శాఖ సర్వం సిద్ధం
## శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయం
## జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో మూడు విడతలుగా జరగనున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, జిల్లా పోలీసు శాఖ తరఫున అన్ని భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తయ్యాయని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు. ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ముందస్తు చర్యల భాగంగా రౌడీ షీటర్లు, అపరాధ ప్రవర్తన కలిగిన వ్యక్తులపై ఇప్పటికే బైండోవర్ చర్యలు చేపట్టినట్లు ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం ద్వారా ప్రజల్లో నమ్మకం పెంపొందించడమే కాకుండా పోలీసు హాజరు, కట్టుదిట్టమైన భద్రతా చర్యలను ప్రజలకు స్పష్టంగా చాటిచెప్పామని తెలిపారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహారా, క్రమశిక్షణ చర్యలు అమలు చేయబడతాయి. నిఘా బృందాలు, స్ట్రైకింగ్ ఫోర్స్, మొబైల్ టీమ్‌లు పరస్పర సమన్వయంతో పనిచేసేలా పక్కా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. అభ్యర్థులు, కార్యకర్తలు మరియు ఓటర్లు ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల, మాట్లాడుతూ...

"శాంతియుత వాతావరణంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ మా ప్రధాన ధ్యేయం. ప్రజలు ఎలాంటి భయాందోళన లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి." అని తెలిపారు.

# కైలాష్ టెక్డి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



: పాల్గొన్న మహిళలు



అనిల్ జాదవ్ శాసనసభ్యులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బోథ్ మండలంలోని నిగిని గ్రామ పంచాయతీ మహారాష్ట్ర సరిహద్దుల్లో గల ప్రసిద్ధిగాంచిన శిఖర్ కైలాష్ టెక్డి ఆలయ వార్షికోత్సవాలు గత 5 రోజుల నుండి శ్రీ లింబాజి మహరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. వార్షికోత్సవాల్లో ఈరోజు ఆఖరి రోజు సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు హాజరయి దర్శించుకున్నారు. ఆలయంలో జరుగుతున్న ప్రత్యేక పూజల్లో శ్రీ లింబాజి మహరాజ్ గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ.. మహారాష్ట్ర కి చెందిన శ్రీ లింబాజి మహరాజ్ మహారాష్ట్ర, తెలంగాణ గుట్టలో ఈ ఆలయాన్ని 2002 లో ప్రారంభించారని 23వ వార్షికోత్సవం సందర్భంగా మహారాష్ట్ర, తెలంగాణ నుంచి భక్తులు పెద్ద మొత్తంలో రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. దైవ మార్గమే గొప్ప మార్గమని ఇక్కడ మొక్కుకున్న వారి సమస్యలకు పరిష్కారం దొరికిందని ప్రజలపై ఉన్న నమ్మకం గొప్పదని అన్నారు. వీరి వెంట ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇచ్చోడ మండలం కోకస్ మన్నూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ కేంద్రమంత్రివర్యులు

## సముద్రాల వేణుగోపాల చారి తో కలిసి పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్..




ప్రచారంలో పాల్గొన్న మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల్ చారి మరియు గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : గ్రామ ప్రజలు నమ్ముకున్న నాయకులను ఎన్నుకోవాలి, గెలిచిన ప్రతినిధులు పారదర్శకంగా అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు చేరేలా పనిచేయాలన్న బాధ్యతను గుర్తుచేశారు అభ్యర్థి గుర్తు బ్యాట్ గుర్తు పై ఓటు వేసి షేక్ షమీన్ భాను గారిని ఘన మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను ఆయన కోరారు వారి వెంట ఇచ్చోడ వ్యవసాయ శాఖ మార్కెట్ అధ్యక్షులు సత్యవతి కోటేష్ గారు మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి మైనార్టీ చైర్మన్ ముస్తఫా సీనియర్ నాయకులు మెహబూబా, పట్ల గోవర్ధన్ యుసిప్ తదితరులు పాల్గొన్నారు

# సమర్తులను గెలిపిస్తే. గ్రామ అభివృద్ధికి నిధులు తెప్పిస్తా

## ఆదిలాబాద్ మండలం మావల గ్రామంలో ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే పాయల్ శంకర్



ప్రచారంలో పాల్గొన్న శాసనసభ్యులు పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : నేను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత ఆదిలాబాద్ అంతా బాగు పడాలని తపనతో పని చేస్తున్నానని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికల ప్రచారం లో బాగంగా ఆదిలాబాద్ మండలంలోని మావల గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రచారంలో పాల్గొని బీజేపీ బలపరిచే సతీష్ గెలుపు కోసం కత్తెర గుర్తుపై ఓటువేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో తిరుగుతూ బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్శంకర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ ప్రజలు ఎంతో కాలం ఎదురు చూస్తున్న ఎయిర్పోర్టును తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు,. ముకుంద్ రఘుపతి . దయాకర్.ఆకుల ప్రవీణ్. గంగాధర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిక



మిర్యాలగూడ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు ఆకర్షతులై వేములపల్లి మండలంలోని రావులపెంట గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల మేకల నర్సయ్య ఆధ్వర్యంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అందిస్తున్న సేవలను నచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పేదల పక్షాన పనిచేస్తుందని అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే న్యాయం జరుగుతుందని చెప్పారు. స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తున్న కార్యకర్తలకు భవిష్యత్తులో సముచితస్థానం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో చేదించిన దొంగతనం కేసు.

**తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితుల అరెస్ట్.**
**ఇద్దరు దొంగల అరెస్టు, రూ 15 వేల విలువ గల మద్యం,2.40 లక్షల డబ్బు తిరిగి స్వాధీనం .**
**ఇదివరకే దొంగతనం కేసులలో పలుమార్లు జైలుకుపోయిన దొంగలు.**
**చాకచక్యంగా వ్యవహరించి, కేసును చేదించిన బేల పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ.**
**జైనథ్ సీఐ జి శ్రావణ్**
**నిందితుల వివరాలు.**
**A1) టేకం జష్వ ఏ సచిన్ (23) s/o టేకం లక్ష్మణ్, గణేష్ పూర్, బేల.**
**A2) షిండే అజయ్ s/o షిండే బాబురావు, గణేష్ పూర్, బేల.**
**వివరాలలో**

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి డిసెంబర్ 7వ తారీఖున అర్ధరాత్రి బేల మండలంలోని శ్రీ దుర్గా వైన్స్ లో 15 వేల రూపాయలు విలువ గల మద్యం మరియు 2.57 లక్షల నగదు ఇద్దరు నిందితులు కలిసి రాత్రి సమయంలో దొంగతనానికి పాల్పడ్డారు. ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు నిన్నటి రోజు నుండి పోలీసు అన్వేషణ ప్రారంభించగా 24 గంటల్లోనే కేసును చేదించి ఇద్దరు నిందితులను జైనథ్ సిఐ శ్రవణ్ మరియు బేలా ఎస్సై ప్రవీణ్ సిబ్బందితో కలిసి పట్టుకోవడం జరిగింది. నిందితులు ఇద్దరి వద్దనుండి దొంగలించిన మొత్తం మద్యం మరియు దొంగలించిన సొమ్ములో నుండి రూ 2,40,200/- తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇద్దరు కలిసి దాదాపు 15 వేల రూపాయలను ఖర్చు చేశారు అని అన్నారు. ఇరువురు దొంగలు అక్టోబర్ నెలలో సైతం ఇదే వైన్ షాప్ నందు దొంగతనం చేయగా ఆ కేసును సైతం బేలా పోలీసులు 24 గంటల్లో చేదించి దొంగలను అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని తెలిపారు. పదేపదే జల్సాలకు అలవాటు పడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో దొంగతనాలకు చేస్తున్న వీరిపై చర్యలు తప్పమని



హెచ్చరించారు. కేసును 24 గంటల్లో చేదించి పోగొట్టుకున్న డబ్బును తిరిగి స్వాధీనం చేసుకోవడంలో సఫలమైన సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో బేల ఎస్సై ఎల్ ప్రవీణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణా తరగతులు

చారకొండ : గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలంలోని రైతు వేదిక వద్ద ఎంపీఓ నారాయణ ఆధ్వర్యంలో ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికలు ఏ విధంగా నిర్వహించాలి, ఎన్నికల సామాగ్రి పై వివరించారు. ఎన్నికల పోలింగ్ రోజు వ్యవహరించాల్సిన విధి విధానాలను, ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే కౌంటింగ్ చేపట్టే అంశాలపై శిక్షణ ఇచ్చారు. పోలింగ్ సమయంలో ఏలాంటి తప్పులు దొర్లకుండ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.




కార్యక్రమంలో ఎమ్మార్వో ఉమా, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎస్సై వీరబాబు , అధికారులు పాల్గొన్నారు.

# అమెజాన్ నందు ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం చేసిన మహిళ అరెస్టు.

**నలుగురి మోసం చేసిన మహిళ, 2.25 లక్షలు వసూలు.**
**వికాస్ యోజన కార్యాలయం పేరుతో మోసం చేస్తున్న మహిళ.**
**బాధితుల ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన మోసం**
**బాధితులు ఎవరైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చు.**
**వన్ టౌన్ సీఐ బి సునీల్ కుమార్**
**నిందితురాలి వివరాలు**
**తన్నీరు హేమావతి (41) W/O వెంకటేశ్వర్లు, కొలిపుర, ఆదిలాబాద్.**

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి : 28-11-2025 సాయంత్రం 6:00 గంటలకు బాధితురాలు కుర్మిల్ల ప్రకాశిత ఏ ప్రణాలీ, w/o నరేశ్, వయస్సు: 29, ఆదిలాబాద్ వారు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా ం

వివరాలలో

ఈ నెల మేలో తన మేనత్త సునిత కుర్మిల్లను సంప్రదించగా అమెజాన్ కంపెనీలో చాట్ ప్రాసెసర్ జాబ్స్ ఉన్నాయని, తనకు తెలిసిన ఓ మేడం ఉద్యోగాలు కల్పిస్తుందని చెప్పింది. దీంతో ఫిర్యాదుదారుతో పాటు ఆవె స్నేహితులైన, పనికంటివారి సహితి, గుమ్ముల లత వారికి కూడా ఉద్యోగం ఉంటుందని చెప్పడంతో వారు ఉద్యోగం చేయడానికి డబ్బులు ఇవ్వడానికి అంగీకరించారని తెలిపారు.

వీరందరూ కలిసి 11-05-2025 న నయారా పెట్రోల్ బంక్ సమీపంలోని ఓ టైలర్ షాప్ పైన ఉన్న ఆఫీస్‌కు తీసుకెళ్లి నిందితురాలు అయినా తన్నేరు హేమావతి(45) పరిచయం చేసి ఆమెను కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలిని అని నమ్మించారు.

ఆమెని విశ్వసించిన బాధితులు 2,25,000/- మొత్తాన్ని విడతలవారీగా




ఇచ్చారు.

అయితే ప్రతిసారీ రేపు, ఎల్లుండి అంటూ ఉద్యోగాలు కల్పించకపోవడంతో, చివరకు ఉద్యోగాలు లేవు, చేయగలిగితే చేసుకోండి అంటూ హేమావతి తన్నేరు బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

బాధితుల ఫిర్యాదు ఆధారంగా సంబంధిత నిందితులుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ఈరోజు నిందితురాలని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.

ఇలాంటి మోసపూరిత ఉద్యోగ ప్రకటనలను నమ్మరాదు, డబ్బులు ఇవ్వటానికి ముందు తప్పనిసరిగా పరిశీలించుకోవాలి అని ప్రజలకు విజ్ఞప్తి.


# తల్లైనా తగ్గేదేలేదు.. ..



కన్నడ బ్యూటీ ప్రణీత అందం..అభినయం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారంతా. ఆ తరహాలో కొన్ని సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో తెరను పంచుకోవడంతో ఆరోజు కాకపోతే తర్వాతైనా పెద్ద స్టార్ కాకుండాపోతుందా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ విశ్వసించారు. కానీ అది జరగలేదు. 'బావ' సినిమాతో లాంచ్ అయిన బ్యూటీ అటుపై ఆరేడు సినిమాలు చేసి టాలీవుడ్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఎక్కడ నుంచైతే వచ్చిందో మళ్లీ అక్కడికే తిరోగమనం చెందాల్సి వచ్చింది. మధ్యలో బాలీవుడ్..కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. కానీ మాతృభాషలో దక్కిన గుర్తింపు ఇంకె భాషలో దక్కలేదు. ఈ క్రమంలో వ్యాపార వేత్త నితిన్ రాజు తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమ అటుపై పెళ్లి సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ బిడ్డకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రణీత సినిమా కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించారు. పెళ్లైంది. ..పిల్లకి తల్లైంది ఇక కుటుంబ జీవితానికే అంకితమవుతుందని భావించారు. కానీ అమ్మడు మ్యాకప్ వేసుకోవడం లో వెనుకడుగు వేయలేదు. పెళ్లి చేసుకున్నా సినిమాల్లో కొనసాగింది. భర్తని ఒప్పించి తనకిష్టమైన రంగం వైపు రాణించాలనే కొర్కెను నెరవేర్చుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా సెగలు తగ్గలేదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా వేదికగా హాట్ ఫోటోలతో వెడెక్కిస్తూనే ఉంది. తల్లి అయింది కాబట్టి ఈసారైనా ఆ వేగం తగ్గుతుందని అంతా భావించారు. కానీ తగ్గేదేలే అంటూ దూసు కుపోతుందని తాజా ఫోటో చూస్తే అర్ధమవుతుంది. బీచ్ లో బికినీలో దిగిన ఓ ఫోటో ఒకటిప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ కలర్ హాట్ బికినీ లో అలా వాక్ చేసుకుంటో వస్తోన్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!


సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉందన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.



ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు

# స్టార్ హీరో డాటర్.. స్టన్ అయ్యేలా

బాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఇటీవల కాలంలో స్టార్ హీరోలకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్స్ సినిమాల్లోకి కాస్త ఎక్కువగానే ఎంట్రీ ఇస్తున్నారు. ముఖ్యంగా స్టార్ డాటర్స్ అయితే నేటితరం గ్లామర్ హీరోయిన్స్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా అడుగుపెడుతూ ఉండడం విశేషం. ఇక గత కొంత కాలంగా సైఫ్ అలీ ఖాన్ కూతురు కూడా గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును అందుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లో వైరల్ అవ్వాల్సిందే. సారా అలీ ఖాన్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో చాలా బిజీగా ఉన్న హీరోయిన్స్ లలో ఒకరు. మొదట బద్రీనాథ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా నేటి తరం యువ హీరోలతో అవకాశాలు అందుకుంటోంది. ఇక అప్పుడప్పుడు బికినీ అందాలతో కూడా షాక్ ఇస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీకి ఈ మధ్యకాలంలో ఫ్యాన్ ఫ్లవర్స్ ఒక్కసారిగా పెరిగి పోయారు. ఆమె పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరికైనా సరే దిమ్మతిరగాల్సిందే. రీసెంట్ గా మోకాళ్ళ మీద కూర్చుని ఉన్న ఒక ఫోటోలో చాలా స్టైలిష్ గా కనిపించింది. సారా గతంలో ఎప్పుడూ లేని విధంగా దర్శనమివ్వడంతో పాటు పాటు ఒక అర్థవంతమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. నేను నా



మోకాళ్ళమీద లేను.. కానీ ప్రస్తుతం డైమండ్స్ దొరుకుతున్నాయి అంటూ వివరణ ఇచ్చింది.




# జిల్లనిపించిన గురు బ్యూటీ



విక్టరీ వెంకటేష్ నటించిన గురు చిత్రంతో తెలుగు వారికి పరిచయమైంది రితికా సింగ్. పాత్ర స్వభావానికి తగ్గట్టు రితిక మాస్ అప్పీల్ రఫ్ నేచుర్ ఆ మూవీకి పెద్ద ప్లస్ అయ్యాయి. నటిగా మంచి మార్కులే వేసారు క్రిటిక్స్. కానీ ఎందుకనో రితిక తెలుగు సినీపరిశ్రమలో క్లిక్ కాలేదు. ప్రస్తుతానికి తమిళంలోనే అడపాదడపా నటిస్తోంది. ఏడాది కాలంగా ఆశించినంత పెద్ద అవకాశాల్ని అయితే అందుకోలేదు. అయితే ఇతర నాయికలకు ధీటుగా సోషల్ మీడియాలో కొన్ని టీజింగ్ వీడియోలు ఫోటోలను షేర్ చేస్తూ అభిమానుల్ని ఆటపట్టిస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com